నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్ శనివారం
07.జూన్.2025

# మహాముత్తారంలో బడిబాట కార్యక్రమం



**మహాముత్తారం జూన్ 6 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావుడియా ప్రకాష్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైనటువంటి విద్యను అందించే దిశగా ప్రభుత్వము అన్ని రకాలుగా కృషి చేస్తుందన్నారు. దానికి అనుగుణంగా పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతుందని, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పింపజేస్తున్నట్లు తెలియజేశారు. తరగతిగది బోధనలో డిజిటల్ విద్యా విధానం, నాణ్యమైన విద్య, విద్యార్థిని విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ, రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు ఇతరత్రా అన్ని సౌకర్యాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. మండల విద్యార్థులు లక్షలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలో చదవడం కంటే ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని విద్యా విధానంలోనే సమూల మార్పులతో కూడిన విద్యాబోధన జరుగుతుందని అన్నారు. మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ వసతి సౌకర్యం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు దేవ్ సింగ్, జాటోత్ రామ్ సింగ్, మంజుల, ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి, జయ మధుకర్ రావు, రఘుపతి రెడ్డి, నాగేందర్ , గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి లైటింగ్ విరాళం



**కాటారం,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి లో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి శుక్రవారం రోజున మండల కేంద్రం లోని వినాయక ఎలక్ట్రానిక్స్ అధినేత బాలసాని సతీష్ లైటింగ్ ను విరాళంగా అందజేశాడు. ఆలయ రెండవ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు లైటింగ్ కొరకు వినాయక ఎలక్ట్రానిక్స్ వారినిసంప్రదించగా, అడిగిన వెంటనే స్పందించిన సతీష్ ఆలయ కమిటీ సభ్యులకు దేవాలయానికి సరిపడా లైటింగ్ ను విరాళంగా అందజేశాడు. వినాయక ఎలక్ట్రానిక్స్ అధినేత బాలసాని సతీష్ ను దేవాలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వేమునూరి ప్రభాకర్ రెడ్డి,కొట్టే రాజేశం,కొట్టే శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ధ్వంసం



**కాటారం,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రమైన గారేపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన పద్మశాలి కుల బాంధవుడు,ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని గురువారం అర్ధరాత్రి అనగా శుక్రవారం తెల్లవారు జామున ఒంటిగంట ప్రాంతంలో బారీ వాహనం ఢీ కొనడం వల్ల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం పూర్తిగా ధ్వంసం కావడం జరిగింది.ఇది చాలా బాధాకర మైన విషయం.బడుగు బలహీన వర్గాలకు చెందిన కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగనిరతి తెలంగాణ జాతి యావత్తు మరిచి పోలేనిది.అలాంటి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని కూల్చి వేసేందుకు కావాలనే కుట్ర జరిగిందా..? లేదా అనుకోకుండా ప్రమాదం జరిగిందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని కాటారం మండల పద్మశాలి సంఘం సభ్యులు అన్నారు.బహుజనుల ఐక్యతను జీర్ణించుకోలేని వ్యక్తులే ఈ సంఘటనకు పాల్పడి ఉంటారని భావించాల్సి వస్తుంది అని పేర్కొన్నారు.కొంతమంది వ్యవహార శైలి పై రాజకీయ కోణంలో సైతం ఈ విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది.కనుక ఏది ఏమైనా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని కూల్చి వేత పట్ల కాటారం పద్మశాలి సంఘం విచారణ వ్యక్తం చేస్తూ అందుకు బాధ్యులైన వారిపై చట్ట రీత్యా కటిన చర్యలు తీసుకోవాలని,అలాగే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి పనులను తనిఖీ చేసిన పంచాయతీ అధికారి వీరస్వామి





**కాటారం,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని శంకరాంపల్లి గ్రామ పంచాయతీ లో పలు అభివృద్ధి పనులను శుక్రవారం రోజున కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి సందర్శించి,ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం లోని రికార్డు లను,పల్లె ప్రగతి పనులను పరిశీలించారు.శంకరాంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ నిర్మాణ పనులను సందర్శించి,పరిశీలించి పలు సూచనలు,సలహాలు తెలియజేసారు.గ్రామ పంచాయతీలో జరుగు తున్న అభివృద్ధి పనులు ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిజాయితీగా పనులు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి,సిబ్బందికి తెలియజేశారు.నర్సరీ లో పెరుగుతున్న మొక్కలను,పెంచే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్య క్రమంలో కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి,పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాద్గారుపల్లి, కొత్తగూడలో రెవిన్యూ సదస్సులు



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 6:-** మిర్యాలగూడ మండలంలోని యాద్గారుపల్లి, కొత్తగూడ గ్రామాల్లో శుక్రవారం రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. యాడ్ యాద్గరుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సదస్సులో ప్రజలు సుమారు 140 వరకు భూ సమస్యలపై ఫిర్యాదులను డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్ కు అందజేశారు. అదేవిధంగా కొత్తగూడ గ్రామపంచాయతీలోపి జరిగిన సదస్సులో కూడ డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదులుపి అందజేశారు. భూ భారతిలో ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకే తీసుకొచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు బి.సత్యనారాయణ, టి.రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్ అనిత, గ్రామకర్యదర్శి విజయ్ లు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కటిన చర్యలు

◆ కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి ◆ ప్రతాపగిరి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు



**కాటారం,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**నకిలీ విత్తనాలు అమ్మిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి రెడ్డి అన్నారు.కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రతాపగిరి గ్రామంలో శుక్రవారం రోజున వ్యవసాయ శాఖ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు,రైతులతో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వర్షాకాల సీజన్ కు రైతులు పత్తి,మిర్చి పంట సాగు కోసం విత్తనాలు కొనుగోలు చేయుటకు రైతులు మండలం లోని గుర్తింపు పొందిన డీలర్ వద్దనే కొనుగోలు చేయాలని అన్నారు.నకిలీ డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తే పంటకు సరైన దిగుబడి రాక తీవ్రంగా నష్టం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు జాగ్రత్త తీసుకోవాలని,నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయ శాఖ,పోలీస్ శాఖ సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. రైతులకు విత్తనాల పై ఏమైనా అనుమానాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి వారి సలహా తీసుకోవాలని సూచించారు.నకిలీ విత్తనాల ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియ పరచాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రేటు తక్కువగా ఉందని ఊరిలోకి వచ్చి అమ్మే వారిని నమ్మి మోసపోవద్దు అని రైతులకు సూచించారు. ఎవరైనా అలా అమ్మినట్లు తెలిస్తే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. సేంద్రీయ ఎరువులు,బయోస్ అని చెప్పి తక్కువ రేటుకు అమ్ము తారని,కానీ అవి నాణ్యమైనవి కావన్నారు.కావున రైతులు ఎరువులు విత్తనాలు పురుగు మందులు కొనుగోలు చేసే ముందు జాగ్రత్తగా ఉండాలని,ఎటువంటి సందేహం ఉన్న వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్,మండల వ్యవసాయ శాఖ అధికారులు,పోలీస్ సిబ్బంది,గ్రామ రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమానికి ప్రముఖ సిద్ధాంతకర్త

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్

◆ ముమ్మాటికీ జయశంకర్ సారే తెలంగాణ జాతిపిత ◆ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం జయశంకర్ జిల్లా కన్వీనర్ అందె భాస్కర చారి





**కాటారం జూన్ 6 నవభూమి ప్రతినిధి:**ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఒక భారతీయ విద్యావేత్త మరియు సామాజిక కార్యకర్త అని,ఆయన తెలంగాణ ఉద్యమానికి ప్రముఖ నుండి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని,ఆయన తరచుగా నదీ జలాల అసమాన పంపిణీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మూల కారణమని పేర్కొన్నారు.జయశంకర్ సార్ కాకతీయ విశ్వ విద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ గా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు అని అన్నారు.విశ్వకర్మ జాతి ముద్దుబిడ్డ,విద్యావేత్త తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం కోసం జీవిత కాలం వరకు పరి తపించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఆచార్య జయశంకర్ సార్ అని అందె బాస్కర చారి అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన ఆచార్య జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపిత గా ప్రకటించినప్పటికీ గత వారం రోజుల నుండి కొన్ని విపరీత ధోరణి వినిపిస్తున్న మన తెలంగాణ సమాజాన్ని పక్కదోవ పట్టించడానికి తీవ్ర ప్రయత్నాలు సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయన్నారు.ఎవరు ఏమన్నా ముమ్మాటికి తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సారే అని విశ్వబ్రాహ్మణ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ అందే భాస్కర చారి పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్వర్ణ కార సంఘం అధ్యక్షులు రామగిరి సదానందం, ప్రధాన కార్యదర్శి కట్ట శంకర మూర్తి తదితర సంఘం నాయకులతో శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూల మాల వేసి, అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ కు మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా స్వర్ణ కార సంఘం జిల్లా అధ్యక్షులు రామగిరి సదానందం మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతి పితగా ప్రకటించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాతృ సంఘం జిల్లా కన్వీనర్ అందే భాస్కర చారి,కో కన్వీనర్ నూతి రమేష్ చారి,స్వర్ణ కార సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామగిరి సదానందం,కట్ట శంకర మూర్తి, ఉపాధ్యక్షులు కొండపర్తి మురహరి చారి,కాటారం మండల స్వర్ణ కార సంఘం అధ్యక్షులు వంగల జనార్ధన చారి, భూపాలపల్లి సంఘం నాయకులు పొనుగోటు రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలను

# పజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి

◆ భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవి కుమార్



**పాలకుర్తి నవభూమి జూన్ 06 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్లో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగగా,ముఖ్య అతిథిగా పూసాల శ్రీమాన్ భాజాపా మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,అమలు చేస్తున్నారని,ఆ సంక్షేమ పతకాలతో దేశంలోని నిరుపేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే కాకుండా దేశం కూడా ఆర్థికంగా ప్రపంచంలో నాలుగో స్థానానికి చేరుకుంది అని,ఇటు దేశంలోని ప్రజల సంక్షేమం చూడటమే కాకుండా అటు దేశ భద్రతకు సంబంధించిన అంశాలలో, ఆపరేషన్ సిందుర్ విషయంలో కూడా ధైర్యంగా,ముందుచూపుతో దాయాది దేశం పాకిస్థాన్ కి చుక్కలు చూపిస్తూ ప్రపంచ దేశాలతో శభాష్ మోడీ అనిపిస్తుంటే దేశంలో ఉండే కాంగ్రెస్ నేతలు మాత్రం పాకిస్థాన్ కి మద్దతుగా సొంత దేశం, మోది పై తప్పుడు ప్రచారం చేయడం సరైనది కాదు అని,ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు పద్ధతి మార్చుకోవాలని సూచించారు ,పదకొండు సంవత్సరాల మోడీ పాలనలో దేశంలో జరిగే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు దుంపల సంపత్, తాజా మాజీ ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, ఎఫ్ ఎస్సి డైరెక్టర్ ఈర్ల రాజు,ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కాసోజు సమ్మేచారి,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజ్, కార్యక్రమం కో కన్వీనర్ ఘనగాని రాజు, పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్, మండల ఉపాధ్యక్షుడు బోనగిరి శ్రీను, మామిండ్ల వెంకన్న, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు లకావత్ రవి, నునావత్ శంకర్, మొగిలి వంశీ, బెల్లి సతీష్, పిట్టల సైదులు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సింగరాజుపల్లిలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**పాలకుర్తి నవభూమి జూన్ 06 :**జనగామ జిల్లా దేవరుప్పుల మండలంసింగరాజుపల్లి గ్రామంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు శివాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికిపాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..హిందూ సంప్రదాయంలో దేవాలయ నిర్మాణం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. గ్రామంలో శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం దేవాలయాలు కేంద్రబిందువులుగా నిలుస్తాయి.గ్రామస్తుల ఆహ్వానానికి నేను ఎంతగానో కృతజ్ఞురాలిని,భవిష్యత్తులో ఈ గుడి గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రమవుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు.అనంతరం అదే గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహిస్తూ, బాలల చదువు కాంతిమయమైన భవిష్యత్తుకు బాట.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉంది అని,అందుకే బడిబాట లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది అని తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇంటికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే లబ్దిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి మాట్లాడుతూ..ఇళ్ల లేని పేదలకు గృహ నిర్మాణం కల నెరవేర్చే ఇందిరమ్మ ఇండ్లు పథకం ఎంతో గొప్పది.ఈ పథకం ద్వారా వేలాది మంది ఆశ్రయహీనులు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నారు.ప్రతి లబ్దిదారుడు తన ఇంటిని సురక్షితంగా, భవిష్యత్తును బలపరిచే విధంగా నిర్మించుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మహబూబాబాద్‌లో బడిబాట కార్యక్రమం ఘనంగా ప్రారంభం





**మహబూబాబాద్ టౌన్ జూన్ 06, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ (ఎల్.బి) లెనిన్ వాట్సల్ టొప్పో వివేకానంద విగ్రహం వద్ద ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పలువురు అధికారులు పాల్గొన్న ఈ ర్యాలీ, విద్యాభివృద్ధిలో సమిష్టి సహకారం ఎంత అవసరమో తెలియజేసింది. మదర్ థెరిస్సా సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేయగా, అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట సంకల్పంతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, విద్య ప్రతి ఒక్కరి హక్కు అన్న సంకల్పంతో ఈ కార్యక్రమం ముందుకెళ్లాలి. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం అని పేర్కొన్నారు.జిల్లా విద్యాధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను జనంలో బలంగా చాటాల్సిన అవసరం ఉంది. బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించి, పాఠశాలల పటిష్టతను పెంచాలి. ఉచిత మధ్యాహ్న భోజనం, టెక్స్ట్ పుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫాంలు, నాణ్యమైన విద్యాబోధన లభ్యమవుతున్నాయి. స్వేచ్ఛ వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం ప్రభుత్వ పాఠశాలలో ఉంది అని వివరించారు.తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు పాటల ద్వారా విద్యా చైతన్యాన్ని పెంపొందించారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, శ్రీరాములు, మెప్మా బృందం, సర్కిల్ ఇన్స్పెక్టర్, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ ఘనవిజయం సాధించింది.

## మచ్చ సందీప్‌కు ఘన నివాళి



**గరిడేపల్లి-నవభూమి :**ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మచ్చ సందీప్ కు ఘన నివాళులు అర్పిస్తున్నట్టు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు చేశారు.శనివారం నాడు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కోదండ రామపురం గ్రామంలో జరిగిన మచ్చ సందీప్ సంతాప సమావేశానికి హాజరైన సందీప్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరంఆయన మాట్లాడుతూ .... రోడ్డు ప్రమాదంలో అకాల మరణానికి గురైన సందీప్ మరణం కుటుంబానికే కాక మొత్తం గరిడేపల్లి మండలానికి తీరని లోటు అని, ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో రాత్రిపూట పశువులు వదిలివేయడం వల్ల అనేక మంది మృత్యువాత పడ్డారని అలాగే గాయాల పాలయ్యారని, అందువల్ల రాత్రి పూట పోలీసు పహార ఉంచాలని పశువులను రాత్రిపూట వదిలివేసే యజమానుల పైన కేసులు నమోదు చేయాలని, గాయాల పాలైన వారికి తక్షణ వైద్య సహాయం అందించే విధంగా ఒక అంబులెన్స్ ను ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి ఉంచి తక్షణ వైద్య సౌకర్యం కల్పించి విలువైన ప్రాణాలు కాపాడాలి ఆయన సూచించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి కోమట్రాజు వెంకట్ ధూపాటి అనిల్ కళ్యాణ్ , దళిత హక్కుల పోరాట సమితి నాయకులు మంద బిక్షంపరికే వివేక్ ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో స్థిరాదాయం పొందాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 06 :**జిల్లాలోని బచ్చన్నపేట మండల కేంద్రంలో సాగుచేస్తున్న మహిళారైతు ఇందిరామూడు ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను శుక్రవారంజిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ స%శీ%దర్శించి పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫాంసాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని రైతులు నష్ట పోవడం జరగదని అందుచేత రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు.ఇప్పటివరకు జిల్లాలో 2వేల మంది రైతులు సుమారు7000ఎకరాలో సాగు చేస్తున్నారని ఈఆర్థిక సంవత్సరంలో 2025 26కు గాను 3,500ఎకరాల లక్ష్యంగా పెట్టుకొని45మంది రైతుల 1716 ఎకరాలను గుర్తించడం జరిగిందన్నారు. సందర్భంగా ఆయిల్ ఫాం సాగు రైతులతో మాట్లాడారు కోతుల బెడద ఉండదని వడగండ్లవానలు వచ్చిన ఆయిల్ ఫామ్కు నష్టం ఉండదని తెలియ చెప్పారు.కలెక్టర్ వెంట ఆయిల్ ఫామ్ ఉద్యాన అధికారి రవికాంత్ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి శశి తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7
హైదరాబాద్
శనివారం
07,జూన్,2025



## బొమ్మాపూర్‌లో బడిబాట కార్యక్రమం

కాటారం,జూన్ 6 నవభూమి ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం రోజున బొమ్మాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ ఐదు సంవత్సరాల పై బడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రుల ను కోరారు. గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,అంగన్వాడి టీచర్లు అందరూ పాల్గొని వీధుల వెంట ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు,నాణ్యమైన విద్య,మరియు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందు బాటులో ఉన్నాయని వారు తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలరాజు,ఉపాధ్యాయులు సారంగపాణి,దేవేంద్ర మేడం,ఇందిరా మేడం,దారం రాజబాపు,భాస్కర్,పల్లవి మేడం,సుధాకర్, అంగన్వాడి టీచర్లు,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం గ్రామంలో విద్యాభివృద్ధికి, ముఖ్యంగా పిల్లల చదువుకు ఊతం ఇచ్చే లక్ష్యంతో నిర్వహించబడింది అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## క్షయ వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేద్దాం





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 06** :క్షయ వ్యాధి రైత సమాజాన్ని సమాజం కోసం దగ్గు దమ్ము ఉన్న ప్రతి ఒక్కరు ముందస్తుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం ద్వారా సాధ్యమని మండల వైద్యాధికారి శ్రీవాణి తెలిపారు.పురపాలక కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2025 ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంచార సేవా కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వ్యాధి లక్షణాలు ఉన్న మరియు అనుమానితుల గుర్తించి వారికి క్షయ వ్యాధి సంబంధించిన అన్ని పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారించాలంటే వ్యాధిని ముందస్తుగానే పసుగట్టి తగిన చికిత్స తీసుకోవడం ద్వారానే సాధ్యమవుతుందని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ శ్రీనివాస్ టీబి డిపిఎం సైదులు, టీబి సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి ,టీబీ నోడల్ ఆఫీసర్ లాబ్ సూపర్వైజర్ అశ్విని, ఐ సి టి సి కౌన్సిలర్ సతీష్, ఐ సి టి సి ల్యాబ్ టెక్నీషియన్ నాగార్జున, టిబి మొబైల్ వ్యాన్ శ్రీకాంత్, రవికుమార్, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు ముమ్మర సాధన చేయాలి

**జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ పంతకాని సమ్మయ్య**

**కాటారంలో వేసవి క్రీడా శిబిరం ముగింపు**



**కాటారం,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**గత నెల రోజులుగా కాటారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది.ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు శిక్షణ అనంతరం కూడా ప్రాక్టీస్ కొనసాగించాలని అన్నారు.కాటారంలో శిక్షణ పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన 14 మంది విద్యార్థులను అభినందించారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన లోచన్ అను విద్యార్థిని సత్కరించారు.ఆసక్తిగల క్రీడాకారులకు కాటారం ఐదు మండలాల కూడలిలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక అథ్లెటిక్ కోచ్ అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.జూన్ నెలలో నిర్వహించు రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణ కల్పించినట్లు తెలిపారు.తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి నాల్గవ తరగతి విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇప్పించాలని తెలిపారు.క్రీడా శిక్షణ శిబిరం విజయవంతానికి సహకరించిన కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ నాయక్, ప్రముఖ వ్యాపారి మద్ది సంపత్,క్రీడాభిమానులు రమేష్ గంట దేవదాస్, ఆత్మకూరి కుమార్ యాదవ్,కోకో కోచ్ అశోక్,కుమారి తదితరులను అభినందించారు.

## నేటి నుండి గిరిజన కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపల్ ఎచ్.రాజేందర్**



**కాటారం,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల బాలుర కళాశాల యందు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్లలో ప్రవేశాల కొరకు కౌన్సిలింగ్ తేదీ. 07/06/2025 నుండి 16/06/2025 వరకు నిర్వహించ బడునని కళాశాల ప్రిన్సిపల్ ఎచ్. రాజేందర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. వివరాల్లోకి వెళితే బైపిసి ప్రథమ సంవత్సరంలో 30 సీట్లు,ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 30 సీట్లకు అర్హత గల గిరిజన(ఎస్టీ) విద్యార్థులు హాజరు కావాలని,ఆసక్తి గల గిరిజన విద్యార్థులు ఎస్ఎస్సి మెమో,కులం, ఆదాయం, టీసీ,ఆధార్,నాలుగు పాస్ పోర్ట్ ఫోటోలు,నాలుగు సెట్ల జిరాక్స్ పత్రాలతో సంప్రదించాలని కోరాడు.ఇట్టి అవకాశాన్ని గిరిజన గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్ తెలియజేశాడు.

## పశువుల అక్రమ రవాణా నివారణకు చర్యలు

**దండేపల్లి-నవభూమి :**పశువుల ఆక్రమ రవాణా నివారణకు జిల్లా సరిహద్దులోని గూడెం చెక్‌పోస్టు వద్ద పకడ్బందీ చర్యలు చేపట్టి వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. మంచిర్యాల-జగిత్యాల జిల్లాల సరిహద్దులో దండేపల్లి మండలం గూడెం చెక్‌పోస్టును గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించి వాహనాల తనిఖీని పరిశీలించారు. ఈనెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, ఎద్దులు, కోడే దూడలను అక్రమంగా తరలించకుండా ఉండేందుకు గూడెం చెక్‌పోస్టు వద్ద ప్రతీరోజు వాహనాలను తనిఖీ చేస్తున్నామని తెలిపారు. పోలీసు, పశు సంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా చెక్‌పోస్టులలో విధులు నిర్వహిస్తున్నారన్నారు.

# జయశంకర్ సారే..తెలంగాణ జాతిపిత

◆ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ అందె భాస్కరాచారి

**భూపాలపల్లి/ మహాముత్తారం జూన్ 6 నవభూమి:** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఒక భారతీయ విద్యావేత్త మరియు సామాజిక కార్యకర్త ఆయన తెలంగాణ ఉద్యమానికి మొదటి నుండి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. ఆయన తరచుగా నదీ జలాల అసమాన పంపిణీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మూల కారణమని పేర్కొనేవారు. జయశంకర్ కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ గా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వకర్మ జాతి ముద్దుబిడ్డ విద్యావేత్త తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం కోసం జీవిత కాలం వరకు పరితపించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఆచార్య జయశంకర్ సార్ అని అందె బాస్కరాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన ఆచార్య జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించినప్పటికీ గత వారం రోజుల నుండి కొన్ని విపరీత ధోరణిలో వినిపిస్తున్న మన తెలంగాణ సమాజాన్ని పక్కదోవ పట్టించడానికి తీవ్ర ప్రయత్నాలు సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయన్నారు. ఎవరు ఏమన్నా ముమ్మాటికి తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని విశ్వబ్రాహ్మణ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ అందే భాస్కరాచారి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రామగిరి సదానందం ప్రధాన కార్యదర్శి కట్ట శంకరమూర్తి తదితర సంఘం నాయకులతో జిల్లా



కేంద్రంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ మెమోరాండం సమర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు రామగిరి సదానందం మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాతృ సంఘం జిల్లా కన్వీనర్ అందే భాస్కరాచారి, కో కన్వీనర్ నూతి రమేష్ చారి, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామగిరి సదానందం, కట్ట శంకరమూర్తి, ఉపాధ్యక్షులు కొండపర్తి మురహరి చారి, కాటారం మండల అధ్యక్షులు వంగల జనార్ధన చారి, భూపాలపల్లి సంఘ నాయకులు పొనుగోటు రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను

# పెంచడమే బడిబాట లక్ష్యం

◆ ఊర్కొండ పేట గ్రామసభలో బడిబాట కార్యక్రమం ◆ తల్లిదండ్రుల్లారా ఆలోచించండి..!

◆ మన ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి ◆ ప్రధానోపాధ్యాయురాలు హాబీబునీసాజి

**కల్వకుర్తి,ఊర్కొండ జూన్ 6,నవభూమిన్యూస్:-** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బడి బాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ను పెంచడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. శుక్రవారం ఊర్కోడ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల తో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు హాబీబునీసా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి , వారి మానసిక పరిపఖ్యతకు అనుగుణంగా విద్యా బోధన అందించడమే ప్రభుత్వ పాఠశాల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాల కంటే దీటుగా నాణ్యమైన విద్యను అందించి, విద్యార్థులను మట్టిలో మాణిక్యాల తీర్చిదిద్దుతున్నామని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్య తో పాటు డిజిటల్ విద్య, రెండు జతల ఉచిత యూనిఫామ్,నోటు పుస్తకాలు, టెక్స్ట్ బుక్స్ అందించడంతో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు




చేస్తున్నామన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, వారిని తప్పకుండా ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే మా ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కన్నాజి,పాండు,జగన్, సునీత,ప్రసాద్ నాయుడు ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలమ్మ, ఉపాధ్యాయుడు రమేష్,ఉపాధ్యాయునీలు జి.భాగ్యలక్ష్మి, శ్వేతారాణి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాలి

◆ బడిబాట కార్యక్రమంను విజయవంతం చేయాలి ◆ మండల విద్యాశాఖ అధికారిణి శ్రీమతి పాదెం మేనక

**మంగపేట,జూన్ 06(నవభూమి):** ప్రభుత పాఠశాలల్లో విద్యార్థుల నమోదును అధిక సంఖ్యలో చేసి ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని దీనికోసం చేపట్టే బడిబాట కార్యక్రమంను విజయవంతం చేయాలని మంగపేట ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన గ్రామసభ లో పాల్గొన్న మంగపేట మండల విద్యాశాఖ అధికారి మరియు మంగపేట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పాదేం మేనకఅన్నారు.ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గూర్చిఅవగహన కల్పించడం జరిగింది.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విద్య ,ల్యాబ్ సౌకర్యం,ఆటపాటలతో కూడిన విద్యార్థి కేంద్రీకృత విద్యాబోధన,ఉచిత యూనిఫాంలు,పుస్తకాలు, నోట్ బుక్స్,మధ్యాహ్న భోజనం,ఆడపిల్లలకు కరాటే శిక్షణ,వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తదితర ఎన్నెన్నో వైవిధ్యభరితమైన కార్యక్రమాలతో కూడిన నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటుందని ,కావున విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాల్లో నమోదు చేపించి ప్రభుత్వం పాఠశాల లకు పూర్వ వైభవం కల్పించాలని ,ఈ దిశగా ఉపాధ్యాయులతో



పాటు తల్లిదండ్రులు కూడా సహకరించాలని,తద్వారా నేటినుండి చేపట్టబడినప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంను విజయ వంతం చేయాలని అన్నారు.ఈ సందర్భంగా బడిబాట ర్యాలీ ని కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మీ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి, ఎఉపాధ్యాయులు , సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, అనంత రావు ,వందన మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క పేద విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదవాలి



**చేగుంట జూన్ 6 నవభూమి** :ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం పాఠశాలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. చేగుంట మండల కేంద్రంలోని సుభాష్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొఫెసర్ రాధాకృష్ణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత ,ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలు గురించి, పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫార్మ్, టెక్స్ట్ అండ్ నోట్ బుక్స్, అందించుట కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని గ్రామ ప్రజలకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గ్రామ సభల్లో ప్రజల నుంచి ఫిర్యాదులు, సూచనలు తెలుసుకున్నామని వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలని , దీని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను పెంచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. కలెక్టర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించడానికి సహకరించాలని ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో బడిబాట ర్యాలీలో కలెక్టర్ పాల్గొని బడిబాట గ్రామసభ విజయవంతానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఐకెపి ఎపిఎం లక్ష్మీనరసమ్మ, సీసీ శ్వేత, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, శ్రీనివాస్, యాదగిరి, కవిత,వెంకటేష్, రేఖ, రాధా, శారదా, రఘుపతి, సుధాకర్ రెడ్డి, సురేందర్,రాజేశ్వర్, మనోహర్, రమాదేవి, భవాని,సరస్వతి,శ్రీవాణి, సిద్ది రాములు, ఉమా,అంగన్ వాడి ఉపాధ్యాయులు రేణుక, రాణీ, సుగుణ, పద్మ, వాణి, స్వర్ణలత,సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలు దూరం

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 06** :నూతన భూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలు దూరమవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తెలిపారు.శుక్రవారం, జిల్లాలోని రఘునాథ పల్లి మండలం మాదారం గ్రామంతో పాటు, జనగామ మండలంలోని ఎల్లంల గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన భూభారతి (ఆర్ఓఆర్ చట్టం) రెండో దశ గ్రామ రెవెన్యూ సదస్సులో జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) పాల్గొని పరిశీలించారు.ఈసందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూసమస్యల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రజల భూసమస్యల దరఖాస్తులను స్వీకరించిన వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూభారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూసమస్యలనుత్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూసమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగాన మోదు చేయాలన్నారు. సహాయకేంద్రం(హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలువివరాలపై ఆరాతీశారు.ఈరెండోవిడత భూభారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈసదస్సులను సద్వినియోగ పరచుకొని భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.ఈపరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్లు మోసిన్, హుస్సేన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక**




**కాటారం,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంట సబ్ సెంటర్ లోని గుండ్రాతుపల్లి గ్రామంలో శుక్రవారం రోజున కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక ఆద్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసారు.ఈ సంధర్భంగా డాక్టర్.మౌనిక మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పరిసరాలు పరిశు భ్రంగా ఉంచు కోవాలని,ఇంటి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని,త్రాగు నీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాతనే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామంలో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని తెలిపారు.ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏంఎల్ఎచ్పి డాక్టర్.సుమన్, హెల్త్ సూపర్ వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,ఏఎన్ఎం విజయలక్ష్మి,ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక వైద్య శిబిరం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కే.మల్లిఖార్జున్ రావు**




**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 06** :వైద్య ఆరోగ్యశాఖ మున్సిపల్ , మెప్మా వారి సంయుక్త ఆధ్వర్యంలో జనగాం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు.ఈసందర్భంగాజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. కే.మల్లికార్జునరావు మున్సిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథులుగాపాల్గొని పారిశుద్ధ కార్మికులకు, స్వయం సహాయక గ్రూపు సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి వైద్యచికిత్సలు నిర్వహించారు.తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ సిబ్బందిద్వారా రక్త,మల మూత్ర నమూనాలను సేకరించి పరీక్షల అనంతరం వైద్యం అందిస్తామన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది తరచూ దుమ్ము,దుళీ ఇతర కాలుష్యానికి బారిన పడుతుంటారని,వారిఆరోగ్యం కొరకు ఈప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు.స్పెషలిస్ట్ వైద్యులు గైనకాలజిస్ట్, డెర్మటాలజిస్ట్ , పల్మనలజిస్ట్ , జనరల్ ఫిజీషియన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట పనులు వేగవంతంగా చేపట్టాలి



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 06** పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంఎదురుగా ఉన్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని(స్థానిక సంస్థలు) అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.ఈసందర్భంగాఅదనపుకలెక్టర్ (స్థానికసంస్థలు)శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలసి పనులను సందర్శించి పరిశీలించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు.చేపడుతున్న పనులను ఎప్పటికప్పుడు నివేదిక రూపంలో తెలియ చేయాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బడిబాట కార్యక్రమంలో భాగంగా ముఖ్య సమావేశం


**పరిగి,జూన్ 6 (నవభూమి)** మండలస్థాయి అన్నిపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, చెర్మాన్, పంచాయతీ సెక్రెటరీ,అంగన్వాడీ టీచర్లకు బడి బాట కార్యక్రమంలో లో భాగంగా సమావేశాన్ని దోమ ఎం ఈ ఓ వెంకట్ దోమ మండల రైతు వేదికలో నిర్వహించి జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభం కావడం జరుగుతుంది కనుక ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రోజు వారీగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల సంఖ్య ని పెంచాలన్నారు,పాఠశాలలో సాంకేతికపరికరాలు డిజిటల్ తరగతుల ద్వారావిద్యార్థులందరికీ నాణ్యమైన విద్య ఇవ్వాలన్నారు. అందరి సహాయసహకరాలతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచాలన్నారు.ఈ కార్యక్రమనికి ముఖ్యాతితి గా హాజరైన దోమ ఎంపీడీవో గ్యామానాయక్ మాట్లడుతు మండలం లోని అన్ని పాఠశాలలు విద్యార్థుల సంఖ్య పెంచి విద్యార్థులందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,అలాగే యూనిఫామ్ 12లోపు ఇవ్వాలన్నారు.బడి బాట కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు, చెర్మాన్,పాఠశాల ఉపాధ్యాయులందరు పాల్గొని విద్యార్థులసంఖ్య ను పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, లాల్య నాయక్ , బాబుచంద్,నందకిశోర్ సార్ సురేష్ పాల్గొన్నారు.



## రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

### కాటారం తహసీల్దార్ నాగరాజు

### చింతకాని లో 196,ధర్మసాగర్‌లో 49 దరఖాస్తుల స్వీకరణ



**కాటారం,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భూ చట్టం 2025 ద్వారా భూ సమస్యల పై సత్వర పరస్కారం చేసుకోవచ్చు అని కాటారం తహశీల్దార్ నాగరాజు అన్నారు.శుక్రవారం రోజున కాటారం మండలం లోని చింతకాని,ధర్మసాగర్ గ్రామాల్లో రెవిన్యూ సిబ్బందితో కలిసి భూ సమస్యల పై రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసారు.కాటారం తహసీల్దార్ నాగరాజు గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను సందర్శించి అధికారులకు పలు సూచనలు సలహాలు సూచించారు. సంభందిత రిజిస్టర్ లను పరిశీలించి,దరఖాస్తుల స్వీకరణ,వర్గీకరణ,నమోదు ప్రక్రియను ఆఫ్ లైన్,ఆన్లైన్ విధానాలలో సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రతిరోజూ నిర్వహిస్తున్న నివేదికను సమయానికి సమర్పించాలని సూచించారు. శుక్రవారం నిర్వహించిన రెండు గ్రామాల రెవిన్యూ సదస్సులలో భూ సమస్యల పై చింతకాని గ్రామం లో 196 దరఖాస్తులు,ధర్మసాగర్ గ్రామంలో 49 దరఖాస్తులు మొత్తం 245 దరఖాస్తులు ఈ రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించినట్లు కాటారం మండల రెవిన్యూ అధికారి నాగరాజు తెలిపారు.స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో,తహసీల్దార్ నాగరాజు,రెవిన్యూ సిబ్బంది,గ్రామ ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

### జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారిణి, వసంత



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 06 :**కలెక్టర్ ఆదేశాల మేరకు సెర్ప్ సంస్థ భారత ప్రభుత్వం పారిశ్రామిక మంత్రిత్వ శాఖ తెలంగాణ పారిశ్రామిక శాఖలు కలసి సంయుక్తంగా ఆలిప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు వివిధ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో వ్యాపారవేత్తలుగా రాణించ ఎడానికి అవగాహనకార్యక్రమంనిర్వహించారుఈకార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధిఅధికారిణి వసంత ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలు పొందిన రుణాలను వ్యాపారవేత్తలుగా రాణించి పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కార్య క్రమాలపై శిక్షణ పొందాలని తెలిపారు.శిక్షణ కార్యక్రమాలను ఇచ్చేందుకు ఆలీప్ స్వచ్ఛంద సంస్థ సిద్ధంగా ఉన్నదని టైలరింగ్ పేపర్ ప్లేట్స్ ఆహార ఉత్పత్తులు తయారీ వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వనున్నది అన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని సాధికారిత సాధించాలన్నారు.ఈఅవగాహన కార్యక్రమంలో పరిశ్రమల అధికారి శివరామకృష్ణ,డిపిఎం. రాజేంద్ర ప్రసాద్,ఏపీఎం జ్యోతి, మండల సిసిలు,మహిళాసంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి 2025 చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

### భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**పాలకవీడు,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ కమలాకర్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ,రైతుల సందేహాలను నివృత్తి చేశారు.భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.భూభారతి రెవెన్యూ సదస్సులు పాలక వీడు మండలంలో జూన్ 20 వరకు గ్రామ గ్రామాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు,కూరపాటి శ్రీనివాసరావు,శ్రీ కాంత్ శేషు, ఇటుకల శేఖర్,మండల అధికారులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ రైతుల తిరుగుబాటు



**గద్వాల-నవభూమి:** : జోగుళాంబ గద్వాల జిల్లాలోని రాజోళి మండలం పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దం టూ చేపట్టిన నిరసనలో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే పోలీసులు, కంపెనీ యాజమాన్యం కవ్వింపు చర్యలతో రైతులు ఆగ్రహం కట్టలు తెంచుకొని దాడులకు తెగబడినట్లు తెలిస్తోంది. శాంతియుతంగా నిరాహార దీక్ష లు చేపట్టిన సమయంలో రై తులను తీయని మాటలతో ప్రజాప్రతినిధులు బోల్తాకొట్టించారు.కంపెనీ ఏ ర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని చెప్పిన ప్ర జాప్రతినిధులు కర్షకులను న మ్మించి తడిగుడ్డతో గొ ంతుకోసే ప్రయత్నం చేశారు. దీనికంతటికి మాజీ ఎమ్మెల్యే కారణంగా తెలుసుకొని ఆయన తీరుతో మొదటికే ముప్పు వచ్చే అవకాశం ఉన్నదని భావించి 12 గ్రా మాల ప్రజలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా తిరగబడ్డారు. భయంతో కంపెనీ యాజమాన్యం అక్కడి నుంచి పలాయనం చిత్తగించింది. దీంతో ప్రస్తుతానికి సమస్య స ద్దుమణిగింది. అయితే ఇథనాల్ కంపెనీ వెనుక అధికార పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే హస్తం ఉన్నట్లు గ్రామస్తులు బహిరంగగానే ఆరోపిస్తున్నారు.ఆ మాజీ ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో తన అనుచరుల ద్వారా కంపెనీ గురించి రైతులు, ప్రజలు ఏం చర్చించుకుంటున్నారో? తెలుసుకొన్నారు. సమస్య సద్దుమణిగిందని భావించి బౌన్సర్లు, భారీ పోలీస్ బందోబస్తుతో పనులు ప్రారంభించడానికి శ్రీకారం చుట్టారు. ఈ విషయం తెలుసుకొన్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, రైతులు ఆ నేత పని పట్టే పనిలో ఉన్నారు. సదరు నేత ముందస్తుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం తన అనుచరులతో కంపెనీ దగ్గరకు ఎవరైనా వెళితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతారని జోరుగా ప్రచారం చేయించారు.దీనికి తోడు మండలానికి చెందిన పోలీస్ అధికారితో ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులతో మాట్లాడించారు. కంపెనీ జోలికొస్తే మీ సంగతి చూస్తానని బెదిరింపులకు పాల్పడినట్లు ఆయా గ్రామాల ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. మాజీ ఎమ్మెల్యే, పోలీసుల అండ చూసుకొని ఫ్యాక్టరీ యాజమాన్యం పనులు ప్రారంభించడానికి పూనుకోవడంతో ఆగ్రహించిన రైతులు కంపెనీ ఆస్తులను ధ్వంసం చేశారు.ఇది ఆ ఎమ్మెల్యేకు రుచించలేదు.. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడ ఫ్యాక్టరీ పనులు జరగాలి.. అడ్డొచ్చే ప్రజలు, రైతులపై కేసులు నమోదు చేయాలని పోలీస్ ఉన్నతాధికారిపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయొద్దని తాము మొత్తుకుంటున్నా.. పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేయడంతోపాటు కంపెనీ నిర్మించే ప్రాంతానికి బౌ న్సర్లను తీసుకురావడంతో రైతులు కన్నెర్ర చేశారు. యాజమాన్యంపై తిరగబడడం తో వారు అక్కడి నుంచి మూట, ముళ్ల సర్దుకొని వెళ్లిపోయారు.క్యాంపు ఖాళీ..పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టే ఇథనాలు ఫ్యాక్టరీ వద్దని చెప్పినా అధికార పార్టీ నేతల అండదండలతో పను లు ప్రారంభించడానికి బుధవారం యాజమాన్యం సిద్ధమైంది. కోపోద్రిక్తులైన ఆయా గ్రామాల ప్రజలు అక్కడ తాత్కాలికంగా ఏర్పా టు చేసిన షెడ్లు, వాహనాలు, కంటైనర్‌ను ధ్వంసం చేశారు. ఈ దాడులతో కంపెనీ యాజమాన్యం వెనక్కు తగ్గింది. అక్కడి క్యాంప్‌ను ఖాళీ చేసి వెళ్లిపోయింది. రాత్రి అక్కడ ఉన్న హిటాచీలు, ధ్వంసమైన వాహనాలను తరలించారు. ప్రస్తుతం అక్కడ దగ్ధమైన కంటైనర్, తాత్కాలిక షెడ్లే క్యాంపు ఖాళీ చేశాడనడానికి నిదర్శనం. దీంతో ప్రజలు ఊపిరిపీల్చుకొని ప్రశాంతగా ఉన్నారు. మళ్లీ కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే తమ ప్రాణాలు అడ్డు పెట్టి ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకుంటామని ప్రజలు హెచ్చరించారు.ఫ్యాక్టరీ వద్దంటే లాఠీలతో కొడ్తారా..?మా ప్రాణాలకు ముప్పుతెచ్చే.. మా పంటలను నాశనం చేసే ఇథనాలు ఫ్యాక్టరీ మాకొద్దంటే మాపై దాడులు చేసి.. అక్రమంగా కేసులు నమోదు చేస్తారా ? అని పోలీసులు, కంపెనీ యాజమాన్యాన్ని పెద్దధన్వాడ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మమ్మల్ని బలవంతగా లాక్కొని వెళ్లి లాఠీలతో కొట్టడం వల్ల తామంతా భయభ్రాంతులకు గురైనట్లు 'నమస్తే తెలంగాణ'తో గోడు వెల్లబోసుకున్నారు. తమను రెచ్చగొట్టడానికి కంపెనీ పనులు ప్రారంభిస్తే వారిని వదిలిపెట్టి వారిపై కేసులు నమోదు చేయకుండా.. తమపై కేసులు పెట్టడం ఏమిటని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తాము ప్రశాంతంగా ఆందోళన చేస్తుంటే తమపై లాఠీలు ఎత్తడం ఏమిటని వారు ప్రశ్నించారు.

## ఎప్పుడెవరిని అరెస్టు చేస్తారోనన్న ఆందోళన



**గద్వాల-నవభూమి:** : ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు భయం, భ యంతో కాలం గడుపుతున్నారు. ఇంకా ఎంతమందిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపుతారోనని ఆందోళన చెందుతున్నారు. పోలీసులు ప్రజలపై చేసిన కేసుల్లో ఎప్పుడు ఎవరిని ఎక్కడ అరెస్ట్ చేస్తారోనని దాడుల్లో పాల్గొన్న ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఆందోళన అనంతరం గ్రామాల్లో నిశబ్ద వాతావరణం నెలకొంది.గురువారం ప్రింట్, సోషల్ మీడియాలో రాజోళి ఎస్సై మాట్లాడిన మాటలు రైతులకు ఆగ్రహం తెప్పిస్తున్నాయి. తాము శాంతియుతంగా ఆందోళన చేస్తే మహిళలు కారంపొడి తీసుక వచ్చి ఆందోళన చేశారని పచ్చి అబద్ధాలు మీడియాలో మా ట్లాడడంపై ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తున్న ప్రజలు ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన పోలీసులు యాజమాన్యం వైపు నిలబడి తమపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.ఆందోళనలో పాల్గొనని వారి పేర్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఉద్దేశ పూర్వకంగా నమోదు చేయడంతో ప్రజలు ఆయన తీరుపై గుర్రుగా ఉన్నారు. పోలీసుల మాట తీరు వల్ల చిన్నధన్వాడ, పెద్దధన్వాడ, నసనూర్, మాన్‌దొడ్డి, నౌరోజీక్యాంప్ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఏదో పెద్ద నేరం చేసినట్లు 40 మంది పై కేసులు నమోదు చేయడంతోపాటు అందులో 12 మందిని రిమాండ్ చేయడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం 12 మందిని అరెస్ట్ చేయ డం, మిగతా వారి కోసం పోలీసులు గాలిస్తుండడం తో ఎప్పుడు పోలీసులు ఎవరిని అరెస్ట్ చేస్తారో నని ఆందోళన చెందుతున్నారు.పోలీసుల తీరు వల్ల గత రెండు రోజులుగా ప్రజలకు కంటి మీద కునుకు లేకుం డా పోయింది. ప్రస్తుతం అరెస్ట్ చేసిన వారితోపాటు వీడియోలు చూస్తున్నామని ఆందోళనలో ఎవరెవరు పాల్గొన్నారో చూసి వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని ఎస్సై చెప్పడంతో ఆయన తీరుపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతమందిని అరెస్ట్ చేస్తారో చేసుకోండి, ఎంతమందిని జైల్లో పెడతారో పెట్టుకోండి అంటూ ఆయా గ్రామాల ప్రజ లు అంటున్నారు. ఎంతమందిని అరెస్ట్ చేసినా జైలు కు పం పినా, మరింత మందిపై కేసులు నమోదు చేసి నా భయపడే ప్రసక్తి లేదని, తమ ప్రాణాలు ఫణంగా పట్టైనా ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని అడ్డుకుంటామని ఆయా గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. బు ధవారం జరిగినా సంఘటనపై పెద్దధన్వాడ గ్రా మం లో ప్రజలు ఒక చోటికి చేరుకొని చర్చించుకుంటున్నారు. నమస్తే తెలంగాణలో వచ్చిన కథనాలను ప్రజలు ఆసక్తిగా చూశారు.అరెస్ట్ చేసి.. రిమాండ్‌కు తరలించి..ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఆందోళన చేయడంతో పాటు కంపెనీ సామగ్రి ధ్వంసం చేసిన విషయంలో రాజోళి పోలీసులు 40 మందిపై కేసులు నమోదు చేశారు. ఇందులో 12 మందిని అరెస్ట్ చేసి గురువారం మహబూబ్‌నగర్ జైలుకు తరలించారు. బుధవారం రాత్రి, రాజోళి, మానవపాడు పోలీస్ స్టేషన్లలో ఉన్న రైతులు, ప్రజలను ఉదయం ప్రత్యేక పోలీస్ వాహనంలో గద్వాలకు తీసుక వచ్చారు. వీరికి వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం కోర్టులో హాజరు పర్చి అటు నుంచి మహబూబ్‌నగర్ జైలుకు తరలించారు. రిమాండ్ చేసిన వారిలో పెద్దదన్వాడ, చిన్నధన్వాడ గ్రామాలకు చెం దిన కుర్వ నర్సింహులు, నరసింహులు, భరత్‌కుమార్, చిన్ననాగేంద్ర, నల్లబోతు కాటం, పరశురాముడు, శివగౌడ్, సూర్యప్రకాశ్, తిప్పారెడ్డి, భీమన్న, మనోహర్, ఏసన్న తదితరులు ఉన్నారు.వద్దంటే లాఠీలతో కొడ్తారా..?మా పచ్చని పంటలను నాశనం చేసే ఇథనాలు ఫ్యాక్టరీ మాకొద్దంటూ ప్రశాంతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు ఆందోళన చేస్తావా? అని అక్కడి నుంచి డీసీఎం వద్దకు ఎత్తుకెళ్లి లాఠీతో ఇష్టం వచ్చినట్లు కొట్టారు. దీంతో తొడలు కందిపోయాయి. తాను డీసీఎం ఎక్కకపోతే నలుగురు పోలీసులు ఎత్తుకెళ్లి డీసీఎంలో పడేశారు. నేనేమి తప్పు చేశానని ప్రశ్నిస్తే కొడుతున్నారు. న్యాయం అడిగితే పోలీసులు కొట్టడం ఏమిటీ? దీన్నిబట్టి కంపెనీకి పోలీసులు వత్తాసు పలుకుతున్నట్లు తెలుస్తున్నది.బోనఫైడ్ కోసం వెళ్తుంటే లాక్కొచ్చారు..మా బిడ్డలకు సంబంధించి కల్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేయడానికి బోనఫైడ్ కోసం రాజోళికి వెళ్తుంటే మోటర్‌సైకిల్ నిలిపి లాక్కొచ్చి పోలీసులు కొట్టారు. నేనేమి తప్పు చేశానని పోలీలను ప్రశ్నిస్తే తీసుకెళ్లి డీసీఎంలో వేశారు. అక్కడ నుంచి మానవపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే వచ్చి మమ్మల్ని విడిపించకపోతే పోలీసులు తమపై మరోసారి లాఠీతో కొట్టేవారేమో. కంపెనీపై పోలీసులకు ఎందుకంత ప్రేమ. పోలీసులు వేల మంది గురించి ఆలోచించకుండా ఒకరి కోసం 12 గ్రామాల ప్రజలను ఇబ్బందులు పెట్టడం సరికాదు.కంపెనీ వద్దుకంపెనీ వద్దని ఇంతకు ముందే ధర్నాలు, దీక్షలు చేశాం. ప్రజలకు హానీ చేసే కంపెనీలు కట్టనీయమని సారోళ్లు మాట ఇచ్చారు. కంపెనోళ్లు పనులు మొదలు పెట్టనీకె రాత్రికి రాత్రే సామన్లు దింపారు. కట్టమని చెప్పి మళ్లీ పనులు మొదలు పెట్టనందుకే ఊరంతా పోయి పనులు అడుకున్నాం. పనులు అడ్డుకున్నందుకు మా ఇంట్లో ఇద్దరిని అరెస్టు చేసి తీసుకుపో యారు. పెద్ద సారోళ్లు మాకు అన్యాయం చేయాలి. మా వాళ్లను విడిపించాలి.నమ్మించి మోసం చేశారు..కంపెనీ వద్దని 12 ఊర్ల మంది పోరాటం చేస్తుంటే సారోళ్లు ఎందుకు అక్కడే కంపెనీ కట్టాలనుకుంటున్నారు. మీకు ఏమీ కాదని చెప్పి నమ్మించి మోసం చేశారు. కంపెనీ కట్టం అని చెప్పి రాత్రికి రాత్రే లేబరు, సా మానులు తెచ్చి పనులు మొదలు పెట్టారు. అందుకే మేం అడిగి నీకె పోయాం. వాళు కొట్టనీకె వస్తే మేం అన్ని దొబ్బి పాడు చేసి వచ్చాం. మా ఊర్లు పాడైపోతే మేమ ఎక్కడి పోవాలి. నా కొడుకు నర్సింహులు, నా మొగుడిని పోలీసులు పట్టుకుపోయారు. పెద్ద సారోళ్లు మరో ఆ సారి ఆలోచించాలి. మేం కంపెనీ కట్టనీయమంటే కట్టనీయం. నూనె చెట్లు సాగు చేస్తామంటే మా వాళ్లు పొలాలు అమ్మినారు.. కంపెనీ కడతామంటే ఎకరం కూడా అమ్మెటోళ్లం కాదు.

## ఫ్యాక్టరీ రద్దయ్యే వరకు పోరాటం

**అయిజ-నవభూమి:** ఇథనాల్ కంపె నీ యాజమాన్యంతో కుమ్మక్కై రైతులపై దండయాత్ర చేయడంతోపాటు కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించినా ఇథనాల్ కంపెనీ పూర్తిగా రద్దయ్యే వరకు పోరాటం కొనసాగించేందుకు 12 గ్రామాల రైతులు పక్కా ప్రణాళికతో ముందుకు అడుగులు వేస్తున్నారు. గురువారం రాజోళి మం డలం పెద్ద ధన్వాడలో చుట్టుపక్కల గ్రామాల రైతు లు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆర్నెళ్లుగా ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దని, పచ్చ ని పంట పొలాల్లో ఇథనాల్ కంపెనీ స్థాపిస్తే పంట పొలాలతోపాటు భూగర్భ జలాలు కలుషితం అవుతాయని నెత్తినోరు మొత్తుకుంటున్నా తమ గోడును సర్కారు, అధికారులు స్పందించకపోగా ఫ్యాక్టరీ యాజమాన్యంతో చేతులు కలిపి తమను వేధించడంతోపాటు పోరాటం చేస్తున్న తమను పోలీసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పెద్ద ధన్వాడ, చిన్నధన్వాడ, నసనూర్, మాన్‌దొడ్డి, నౌరోజీక్యాంప్, చిన్నతాండ్రపాడు, వేణిసోంపురం, కేశవరం వంటి గ్రామాల్లో భూగర్భ జలాలు కలుషితం అవుతాయని అధికారులకు మొర పెట్టుకున్నా కంపె నీ యాజమాన్యం స్పందించకపోవడంతోపాటు పోలీసులను ఉసిగొల్పి తమపై కేసులు బనాయించిందని ఆరోపిస్తున్నారు.ఫ్యాక్టరీ వద్దని ఆందోళన చేసి న తమను అకారణంగా కేసులు పెట్టడంలో ఆంతర్యమేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వంలోని కొం దరి ప్రోద్బలంతోనే రైతులపై కేసులు వేశారని, కేసులను ఎలాగైనా ఎదుర్కొంటామని చెబుతున్నారు. 12 గ్రా మాల సమిష్టి నిర్ణయంతోనే ఫ్యాక్టరీ రద్దుకు దశల వారీ గా పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నారు. పచ్చని పంట పొలాలతోపాటు నరడిగడ్డకు జీవనాధారమైన తుంగభద్ర నదీ జలాలను కలుషితం చేసే ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేసే వరకు పోరాటం విరమించేదిలేదన్నారు.కేసులెందుకు పెడ్తారు?ఆర్నెళ్లుగా ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దని ఉన్నతాధికారులు, పాలకులు, ప్రజాప్రతినిధులకు వినతులు అందజేశామని, కంపెనీ రద్దు చేయాలని నిరసన దీక్షలు చేపట్టి, అధికారంలో ఉన్న మంత్రులు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలను కలిసి గోడు వినిపించినా, ఫ్యాక్టరీ ఏర్పాటుకే ప్రభుత్వం మొగ్గు చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ జాతిపితగా గుర్తించాలి

### విశ్వబ్రాహ్మణ సంఘం






**మిర్యాలగూడ నవభూమి జూన్ 6:-** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా గుర్తించాలని చెప్పి శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శిరసనగండ్ల ఈశ్వరచారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి చేర్యాల వెంకటాచారి, జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి గోవర్ధన్ ఆచారి, మిర్యాలగూడ పట్టణ కార్పెంటర్ సంఘం అధ్యక్షులు కొండోజు మల్లికార్జునచారి, మండల విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి తాడోజు శ్రీనివాస చారి, కార్పెంటర్ యూనియన్ కార్యదర్శి నర్సింగోజు రామాచారి, కోశాధికారి హనుమాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు కన్నె కంటి శ్రీనివాసాచారి, నర్సింగ్రోజు పెద్దయ్యచారి, బైరోజు రవీంద్రచారి దాసోజు కాంతాచారి పిచ్చయ్యచారి ఉపేంద్రచారి, శ్రీకాంత్ ఆచారి భీష్మాచారి పాల్గొన్నారు

## సుశిక్షితులైన ఉపాధ్యాయులున్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి:ఎంపీడీఓ శర్మ



**మిర్యాలగూడ నవభూమి జూన్ 6:-** విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా సుశిక్షితులైన ఉపాధ్యాయులున్న ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులకు గ్రామ ప్రజలను ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ కోరారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ బోధన చేస్తున్నారు. విశాలమైన తరగతి గదులు సుశిక్షిత ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నందున ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు దుస్తులు పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నదనీ, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలునాయక్, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ గువ్వల నాగమణి, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, మహబూబ్అలి, అప్పనబోయిన వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

## పర్యావరణ విధ్వంసాన్ని నిరసిస్తూ ప్రకృతిని కాపాడాలంటున్న ప్రకృతిప్రేమికులు



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 6:-** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ సుందరయ్య పార్కులో పర్యావరణ విధ్వంసాన్ని నిరసిస్తూ ప్రకృతిని కాపాడుకోవాలని సామాజికవేత్త రాజు, విద్యావేత్త ప్రభాకర్ ప్రకృతి ప్రేమికులను కోరారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ సుందరయ్య పార్కు అహర్నిశలు కృషి చేస్తూ పట్టణ ప్రజలకు మంచి వాతావరణాన్ని కల్పిస్తున్న పార్కు నిర్వాహకుడు పి వెంకటేశ్వర్లు ను డాక్టర్ జె.రాజు సీనియర్ సిటిజన్స్ అభినందించారు. అనంతరం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పర్యావరణాన్ని చెడగొడుతున్న పాలకుల విధానాలు నిరసించాలని, మిర్యాలగూడ పట్టణంలో రోడ్డు వెంట చెట్లు నాటాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పథకాలు రూపొందించాలన్నారు. యుద్ధాల పేరు మీద ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల మీద జరుగుతున్న దాడి వల్ల పర్యావరణ విద్వంసం భయంకరంగా జరిగిపోతున్నదని అట్లాగే మధ్య భారతంలో ఆదివాసీల మీద యుద్ధం చేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడడం మానుకోవాలని రాజు అన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని పిలుపునిచే బదులు ప్లాస్టిక్ ఉత్పత్తి జరగకుండా నిషేధించవలసిన అవసరం ఉందని అట్లాగే మొత్తం ప్రపంచానికే ఊపిరితిత్తులుగా ఉన్న అడవులను నరికి వేస్తూ నిధుల కోసం నదులను గుట్టల్ని ఖనిజాలను బహుళ జాతీయ కంపెనీలకు అప్పగించడానికి ఆ ప్రాంతాల్లో ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుతున్న ఆదివాసులను వల్ల కొండగా నిలిచే అన్నలను హతమారుస్తూ పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న పాలక విధానాలను పర్యావరణ ప్రేమికులు పర్యావరణ దినోత్సవ సందర్భంగా నిరసించాలని కోరారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రాణాలర్పిస్తున్న వాళ్లకోసం ఒక నిమిషం మౌనం పాటించారు. సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సీనియర్ సిటిజన్స్, అంబేద్కర్ విద్యార్థి సంఘం సాగర్ , జర్నలిస్ట్ వీటి, పూర్వ విద్యార్థులు మణికంఠ, తరుణ్, సిందుజ, పలువురు పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు

నవభూమి
www.navabhoomi.in
9 హైదరాబాద్ శనివారం 07,జూన్,2025


# ప్రతి దరఖాస్తునూ స్వీకరించాలి



**బోధన్-నవభూమి :** రైతు ఇచ్చే ప్రతి దరఖాస్తునూ స్వీకరించాలని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలువాలని పేర్కొన్నారు. సాలూరా మండల కేంద్రంతోపాటు రుద్రూర్ మండలం రాణంపల్లిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను గురువారం పరిశీలించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా..? తదితర అంశాలపై ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రతగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలను నమోదుచేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ హెల్ప్‌డెస్కులు, రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని తెలిపారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఈ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తుదారులను పదే పదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ తారాబాయి, సిబ్బంది ఉన్నారు.

## యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

**మోమిన్ పేట సీఐ, జి వెంకట్**



**మోమిన్ పెట్ (నవభూమి ప్రతినిధి):** సమాజంలో నేటి యువత స్వయం ఉపాధిని ఎంచుకొని కుటుంబానికి అండగా నిలవాలని మోమిన్ పేట,సిఐ,జి వెంకట్ అన్నారు. శుక్రవారం మోమిన్ పేట మండల కేంద్ర ంలోని కొత్త బస్టాండ్ లో, ఎస్ ఎస్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి యువత ఇటీవల కాలం లో, ఆన్లైన్ బెట్టింగులకు, మరియు చెడు వ్యసనాలకు పాల్పడి, ఆర్థికంగా నష్టపోయి కుటుంబానికి భారంగా మారి, మానసికంగా, కృంగిపోయి, సమాజంలో చులకన అవుతున్నారనిఅన్నారు. మారుతున్న కాలానికి అనునుగుణంగా కొత్త కొత్త వ్యాపార ఆలోచన తో, యువత ముందుకు వచ్చి తమ కాళ్ళ మీద తాము నిలబడి ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే,, కుటుంబం, సమాజం గర్వపడుతుందన్నారు. మండల కేంద్రంలో ఎస్ ఎస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చి న, యజమాని, షఫీ ని, అతని సోదరుడు ఖలీల్ ను,సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారి, మక్సుద్, ఖాలేద్, పలువురు చిరు వ్యాపారులు, పాల్గొన్నారు.

## కల్వరాల ప్రభుత్వ పాఠశాల కొలువుల పాఠశాల జిల్లా పర్యటక అధికారి కాల్వరాల నరసింహ

**ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి**



**వీపనగండ్ల, జూన్ 7 నవభూమి :** వీపనగండ్ల మండల పరిధిలోని కాల్వరాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల కొలువుల పాఠశాల అని జిల్లా పర్యటక అధికారి కల్వరాల నరసింహ అన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో జయశంకర్ మన ఊరు మనబడి గోడపత్రికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, పర్యాటక అధికారి కల్వరాల నరసింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత ప్రభుత్వ కొలువులలో ఉన్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని మన ఊరి బడిని మనమే కాపాడుకుందాం అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించి అప్పుల బారిన పడకుండా నాణ్యమైన విద్యను అందిస్తున్న మన ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జితేందర్ గౌడ్, పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంపత్రావుపల్లి గ్రామంలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించిన హెచ్‌ఎం ఉపాధ్యాయులు, కార్యదర్శి దర్గా




**వీపనగండ్ల జూన్ 7 నవభూమి :** వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సంపత్రావుపల్లి గ్రామంలో ఉపాధ్యాయులు జయశంకర్ బడిబాట ర్యాలీ చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో చదివించడం వలన ఉపయోగాలను అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తే ఉచితంగా నాణ్యమైన విద్య, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా ప్రభుత్వమే ఇస్తుందని అన్నారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం సదుపాయం ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తుందని అన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యను బోధిస్తనవ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దర్గా, పాఠశాల ఉపాధ్యాయులు అనిత, శంకర్, లింగయ్య, ఏ ఏ పి సి చైర్మన్ బక్కమ్మ, నాగముని గ్రామ పెద్దలు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# ఎస్సారెస్పీ కాల్వలకు మరమ్మతులేవీ?



**అర్వపల్లి-నవభూమి :** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు(ఎస్సారెస్పీ) రెండో దశ కింద 20 ఏళ్ల కిందట రూ.1,100 కోట్లతో 69, 70, 71 డీబీఎం మెయినకాల్వలు, ఉప కాల్వలను తవ్వారు. అయినప్పటికీ నేటికీ చివరి భూములకు నీరందడం లేదు. ఎస్సారెస్పీ కాల్వలను 2.44 లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించే లక్ష్యంతో రూపకల్పన చేశారు. జనగాం జిల్లా కొడకండ్ల వద్ద ఉన్న బయ్యన్నవాగు నుంచి శ్రీరాంసాగర్ రెండో దశ కాల్వలకు నీటిని విడుదల చేస్తారు. జిల్లాలోని తిరుమలగిరి మండలం వెలిశాల సమీపంలో 69, 70, 71 డీబీఎం మెయిన కాల్వలలోకి నీరు ప్రవహిస్తోంది. సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాల్లోని 14 మండలాల్లోని 203 గ్రామాలకు 320 చెరువులు, కుంటలకు ప్రతిఏటా వానాకాలం, యాసంగి సీజనలకు నీటిని అందిస్తున్నారు. శ్రీరాంసాగర్ కాల్వలు అస్తవ్యస్తంగా చెట్ల పొదలతో మట్టి పూడిపోయి అధ్వానంగా మారాయి. 30 శాతం నీరు వృథాగా పోతుంది. సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల, నూతనకల్, మోతె, పెనపహాడ్, ఆత్మకూరు(ఎస్), నడిగూడెం, గరిడేపల్లి మండలాల్లోని చివరి భూములకు నేటికీ నీరు అందిన దాఖలాలు లేవు. రైతులు ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా, ఆందోళనలు చేసినా పట్టించుకునేనాథుడే కరువయ్యారని రైతులు వాపోతున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలో రామన్నగూడెం గ్రామసమీపంలోని ఉపకాల్వకు తూతూమంత్రంగా ఉపాధిహామీ పథకం కింద రూ.6లక్షలతో చెట్లను మాత్రం తొలగించారు. కాల్వ పటిష్ఠతను పట్టించుకోవడంలేదు. అర్వపల్లి, కుంచమర్తి, తిమ్మాపురం గ్రామాల సమీపంలో ఉపకాల్వలు పిచ్చిమొక్కలు మొలిచి దర్శనమిస్తున్నాయి. పెద్దచెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి కాల్వల మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. 70 కిలోమీటర్ల పొడవున 71 డీబీఎం మొయిన కాల్వసూర్యాపేట జిల్లాలో 71 డీబీఎం మెయిన కాల్వ 70 కిలోమీటర్ల మేర ఉంది. ఈ కాల్వ కింద 1.44 లక్షల ఎకరాల భూమిని సాగులో తెచ్చేలా కాల్వలు తవ్వారు. ఈ కాల్వ కింద జాజిరెడ్డిగూడెం మండలంలో 10-ఎల్, 12-ఎల్, 18-ఎల్, 19-ఎల్, 11-ఆర్, 13-ఆర్, 14-ఎల్, 15-ఎల్, 16-ఆర్, 1-ఆర్, నాగారం మండలంలోని 4-ఆర్, 6-ఎల్ ఉపకాల్వలు ఉన్నాయి. ఈ ఉపకాల్వలు చెరువులు, కుంటలు నింపడానికే పరిమితమయ్యాయి. లస్కర్ల నియామకం ఎప్పుడో శ్రీరాంసాగర్ కాల్వల గుండా ప్రవ హించే నీటిని రైతులకు సక్రమంగా అందజేయడానికి ప్రభుత్వాలు లస్కర్ల నియామకం చేస్తామని ప్రకటనలు చేస్తున్నారే తప్ప నియమించలేదు. కాల్వలకు కొంతమంది ఇష్టానుసారంగా గండ్లు పెట్టడం, తూములు, షటర్లను చోరీచేస్తున్నారు. 69 డీబీఎంకు 46 మంది లస్కర్లు, 70 డీబీఎంకు 5 మంది, 71 డీబీఎంకు 150మంది లస్కర్లు అవసరం ఉన్నట్లు అధికారులు గుర్తించినా నేటి వరకు నియామకం చేపట్టలేదు. వీటిని కాపాడానికి లస్కర్ల నియామకం ఎంతో అవసరముంది. అంతంతమాత్రంగా మరమ్మతులు శ్రీరాంసాగర్ మెయినకాల్వలు 150 కిలోమీటర్ల మేర విస్తరించిఉన్నాయి. 12ఏళ్ల కిందట శ్రీరాంసాగర్ ఆధునీకీకరణ కోసం ప్రతిపాదిం చిన రూ.300కోట్ల నిధులు విడుదల కాలేదు. తూతూమంత్రంగా రూ.12 కోట్లతో నాగారం మండలం నుంచి జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం వరకు లైనింగ్ పనులు చేపట్టి వదిలేశారు. 69, 70, 71 డీబీఎం కింద 140 కిలోమీటర్లు సిమెంట్, కాంక్రీట్‌తో లైనింగ్ చేస్తే 2.44 లక్షల ఎకరాలకు నీరు అందే అవకాశం ఉంది. రూ.2కోట్లతో 45 తూములను మరమ్మ తులు చేసినా నేటికీ పూర్తి కాలేదు. మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు పంపాం.శ్రీరాంసాగర్ రెండో దశ కాల్వల ఆధునీకీకరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు కేటాయిస్తే లైనింగ్ పనులు ప్రారంభిస్తాం. కొన్ని చోట్ల ఉపకాల్వలు అనవాళ్లు కోల్పోయిన మాట వాస్తవమే. ఉపాధిహామీ పథకం కింద పనులు చేపట్టాలని నివేదికలు పంపాం. హరిస్వరూప్, ఏఈ ఎస్సారెస్పీపిచ్చి మొక్కలను తొలగించాలి. మెయిన, ఉపకాల్వల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలి. ఏళ్ల తరబడి లైనింగ్ పనులు ప్రారంభిస్తామని చెబుతున్నారు తప్ప పనులు మాత్రం చేయడంలేదు. లష్కర్లను నియమించి నీటి వృథాను అరికట్టాలి.

# పేపర్ బాయ్ నుంచి టెన్త్ విజేతగా



**ఉప్పునుంతల-నవభూమి:** :ఓ చిన్నారి కలలు పెద్దవి కావచ్చు, కానీ అవి నిజమవ్వాలంటే సంకల్పమే ఆయుధం కావాలి. అలాంటి ఓ కథ %-% భాను ప్రసాద్ గాథ. పేదింటి పిల్లవాడు, పేపర్లు పంపుతూ కుటుంబానికి తోడుగా నిలుస్తూ చదువు అనే దీపాన్ని ఆరనివ్వకుండా సాగించిన అతని పోరాటం ఇప్పుడు పలువురికి ప్రేరణగా మారింది. ప్రతీరోజూ తెల్లవారుజామునే లేచి పేపర్లు పంపించి, అనంతరం పాఠశాలకు వెళ్లే భాను ప్రసాద్ ఇప్పుడు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి, తన కలలకు ఒక అడుగు దగ్గరయ్యాడు. ఇతని విజయానికి ముఖ్య కారణంగా నేడు యువజన కాంగ్రెస్ నుండి వచ్చిన సాయం. ఆర్థికంగా వెనుకబడిన ఇతనికి అవసరమైన పుస్తకాలు, ఫీజుల భారం, మానసిక భరోసా అందించడంలో యువజన కాంగ్రెస్ ప్రముఖ పాత్ర వహించింది. "నన్ను నమ్మిన యువజన కాంగ్రెస్ నాయకులకు నా జీవితాంతం కృతజ్ఞత," అంటూ భావోద్వేగంగా తెలిపిన భాను ప్రసాద్, పోలీస్ అధికారి కావాలన్న కలను నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తానంటున్నాడు. ఇటువంటి కథలు యువతలో ఆశ రేకెత్తిస్తాయి. 'పరిస్థితులు కాదు, మన లక్ష్యం దిశగా నడిచే సంకల్పమే మన నిజమైన బలంగా మారుతుంది' అనే సందేశాన్ని భాను ప్రసాద్ గుర్తు చేశారు. పేపర్ బాయ్‌గా పని చేస్తూ ఉన్నత విద్య కోసం పోరాడుతున్న విద్యార్థికి యువజన కాంగ్రెస్ ఆర్థికంగా అండగా నిలిచింది. మండల కేంద్రానికి చెందిన మేడమోని భాను ప్రసాద్ ఈ ఏడాది జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు. ఉన్నత చదువుల కోసం సికింద్రాబాద్ ప్రభుత్వ కళాశాలలో చేరిన భాను, ఉదయం పేపర్లు వేస్తూ హాస్టల్ ఫీజు కట్టేంతవరకు శ్రమిస్తున్నాడు. భానును ప్రోత్సహించేందుకు యువజన కాంగ్రెస్ ఉప్పునుంతల మండల శాఖ తరపున శుక్రవారం రూ.15,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. "నేటి యువతకు చదువు ఒక ఆయుధం. వెనుకబడిన వర్గాల పిల్లలు ముందుకు రావాలంటే మేం అండగా నిలవాలి. భాను లాంటి ప్రతిభావంతుల్ని చూస్తే గర్వంగా ఉంది" అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడమోని భాస్కర్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు వెల్టూరి రేణయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష్మయ్య, తాలూకా ఉపాధ్యక్షుడు మొగిలి మహేష్, యువ నాయకులు ఎడ్ల నరేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మండలి శివ శంకర్, పానం సైదులు, గుద్దటి బాలరాజు, కొట్టే శ్రీను, మాత్రు నాయక్, రేణయ్య అఖిల్, వగ్గు శివ తదితరులు పాల్గొన్నారు.

# 60 డివిజన్లు..1.79లక్షల ఓటర్లు




**మంచిర్యాల-నవభూమి:** : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తుదిరూపం దిద్దుకోనుంది. ఇప్పటికే కార్పొరేషన్‌గా ప్రకటిస్తూ గెజిట్ కూడా విడుదలైంది. మొత్తంగా లక్ష79వేల 516 మంది ఓటర్లతో 60 డివిజన్లుగా అవతరించనుంది. ఇందుకు సంబంధించిన డివిజన్ల ప్రక్రియ పూర్తికాగా ఈ నెల 11 వరకు అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అలాగే 12 నుంచి 16వ తేదీ వరకు స్వీకరించిన అభ్యంతరాలపై కసరత్తు చేసి కలెక్టర్ ఆమోదం తీసుకోనున్నారు. 19న పురపాలకశాఖకు నివేదించి, 21వ తేదీన తుది ముసాయిదా జాబితా విడుదల చేయనున్నారు. దీంతో డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పూర్తి కానుంది. ఒక్కో డివిజన్‌లో 2700 నుంచి 3300 వరకు ఓటర్లను కేటాయించారు. విలీన గ్రామాలతో...మున్సిపాలిటిగా ఉన్న మంచిర్యాలలో సమీప గ్రామాలు, నస్పూర్ మున్సిపాలిటీని కలిపి ప్రభుత్వం కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. సమీప గ్రామాలైన వేంపల్లి, కొత్తపల్లి, ముల్కల్ల, గుడిపేట, నర్సింగాపూర్, చందనాపూర్‌తో పాటు నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్, సీతరాంపల్లి, సీసీసీ, నస్పూర్ గ్రామాలను విలీనం చేశారు. ప్రస్తుతం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 2,48,283 మంది జనాభా ఉన్నారు.- ఎన్నికలకు సిద్ధం..రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో ప్రభుత్వం ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తోంది. వార్డుల విభజన ప్రక్రియ పూర్తికాగానే రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఎన్నికలకు సమాయత్తం కావాలని సీఎం సూచించిన నేపథ్యంలో అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. కాగా గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ముందే పురపాలక సంఘాల సమరానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. జూలై మూడోవారంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు 2025 జనవరి 28న ముగిసింది. దీంతో అప్పటి నుంచి మున్సిపాలి టీలు ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నాయి. దీంతో అధికారులపైన అదనపు భారం పడి అభివృద్ధిపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు మున్సిపల్ కార్పొరేషన్‌కు పాలకమండళ్లు లేకపోవడంతో కేంద్రప్రభుత్వం ప్రతీ సంవత్సరం విడుదల చేసే నిధులు కూడా నిలిచిపోయాయి. దీంతో అభివృద్ధి కుంటుపడుతుందని భావిస్తున్న ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం ద్వారా మున్సిపాలిటీలను బలోపేతం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.- త్వరలో రిజర్వేషన్ల ఖరారు...రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే గ్రామాలు పంచాయతీల్లో వార్డుల విభజన ప్రక్రియ ముగియగా ఓటరు జాబితాలు సైతం సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో పట్టణాల్లో వార్డుల విభజన చేపట్టగా ఆ ప్రక్రియ పూర్తికాగానే ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారవర్గాలు భావిస్తున్నాయి. రిజర్వేషన్లు కూడా త్వరలో ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.- సిద్ధపడుతున్న ఆశావహులు...మంచిర్యాల కార్పొరేషన్‌లో వార్డుల విభజన ముగియడం త్వరలో రిజర్వేష న్ ప్రక్రియ కూడా చేపట్టనుండడంతో వివిధ డివిజన్లకు పోటి చేసే ఆశావహు లు అందుకు సిద్ధపడుతున్నారు. కార్పొరేషన్ లో 60 డివిజన్లకు గాను టికెట్లు పొందేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది.

# జిల్లాలో సరిపడా సన్నబియ్యం నిల్వలు

**నస్పూర్-నవభూమి:** : జిల్లాలో సన్న బియ్యం నిల్వలు పంపిణీకి సరిపడా ఉన్నాయని, కార్డుదారులు ఆందోళన చెందాల్సినవరం లేదని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. నస్పూర్‌లోని 5,8 నంబర్ల రేషన్ షాపులను గురువారం కలెక్టర్ సందర్శించి బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. కార్డుదారు లతో కలెక్టర్ మాట్లాడారు. పంపిణీ జరుగుతున్న తీరు ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జూన్, జూలై, ఆగస్టు మాసాలకు సంబందించిన రేషన్ బియ్యంను ఈ నెల 30వ తేదీ వరకు మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తామన్నారు. సాంకేతిక సమస్య తలెత్తితే ఈ-పాస్ ఇంజనీర్లు పరిష్కారం చేస్తారని, సజావుగా పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకుంటమన్నారు. సన్న బియ్యం నిల్వలు పంపిణీకి సరిపడా ఉన్నయని, కార్డుదారులు ఆందోళన చెందాల్సినవరం లేదన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుం దని, నిల్వలు అవసరం ఉన్నట్లయితే వెంటనే సంప్ర దిస్తే తక్షణమే సరఫరా చేస్తామని కలెక్టర్ అన్నారు.

## బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**ఎంఈఓ వరలక్ష్మి**





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 6:-** బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అడవిదేవులపల్లి మండల విద్యాధికారి వరలక్ష్మి కోరారు. శుక్రవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో వరలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్‌ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను3 అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనము, రెండు జతల యూనిఫామ్, అందజేస్తున్నామన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించి ఆయా సబ్జెక్టులలో విద్యార్థులు ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యే విధంగా శిక్షణ అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్యను అందిస్తున్నారన్నారు. గ్రామంలోని స్వచ్ఛంద సంస్థలు, అంగన్వాడీ టీచర్లు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సామాజికవేత్తలు, వివిధ పార్టీల నాయకులు, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో బడి ఈడు పిల్లలు చేర్పించేందుకు తమ వంతు కృషి చేయాలని ఎంఈఓ కోరారు. సమావేశంలో ఏపిఎం శేషయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ విజయలక్ష్మి, కార్యదర్శి శ్రీను, ఎన్జీఓ చిన్న నాయుడు, మహిళా సంఘం బాధ్యులు, అడవిదేవులపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు, అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి బడిబాట

**ఖమ్మం-నవభూమి, :** రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాల్లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం నుంచి బడిబాట కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలను గత నెల నుంచే రాష్ట్ర విద్యాశాఖ ప్రారంభించింది. దీనిలో భాగంగా గత నెల 9, 16, 26, 30 తేదీల్లో మొత్తం నాలుగు పీటీఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్స్) సమావేశాలు నిర్వహించారు. సర్కారు బడులకు వేసవి సెలవులు ఉన్నందున ఈ సమావేశాలను యథా ప్రకారం పాఠశాలల్లో కాకుండా జన సమ్మర్ధం ఉన్న ప్రదేశాలైన గ్రామాల్లోని కూడళ్లు, రచ్చబండ వంటి వివిధ ప్రదేశాల్లో ఈ సమావేశాలు జరిగాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులు కలిసి ప్రభుత్వ స్కూళ్ల పనితీరు గురించి ఈ సమావేశాల్లో ప్రజలకు వివరించారు. దీంతోపాటు ప్రభుత్వం వివిధ పథకాల పేరుతో సర్కారు బడుల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, వివిధ ప్రయోజనాలను వివరించారు. 'మన ఊరు %-% మన బడి/ మన బస్తీ %-% మన బడి' కార్యక్రమం పేరిట గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వందల కోట్లు వెచ్చించి సర్కారు బడులను అత్యున్నతంగా తీర్చిదిద్దిన విషయం విదితమే. ఈ సొమ్ముతో వేలాది పాఠశాలల్లో తగిన భౌతిక వనరులు, మౌలిక సదుపాయాలు సమకూరాయి. ఈ పథకంతో సర్కారు బడుల దశ తిరిగింది. గత సర్కారు ముందుచూపుతో చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ప్రయోజనం పొందారు. అదనపు తరగతి గదులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, వంట గదులు, భోజన శాలలు, ప్రహరీగోడలు, మరుగుదొడ్లు, మూత్రశాలల వంటి అనేక సదుపాయాలు సమకూరాయి. దీంతో ప్రభుత్వ బడులపై తల్లిదండ్రుల ఆలోచన దృక్పథం క్రమేపీ మారింది. దశాబ్దాల తరబడి బోసిపోతున్న ప్రభుత్వ పాఠశాల భవనాలు ఈ పథకాలతో ఆకర్షణీయంగా ముస్తాబయ్యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్వయంగా విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఉపాధ్యాయులు, విద్యార్థుల కోసం పాఠశాలల పనితీరులో నిజంగానే మార్పులు వస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు విశ్వసించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన ఫలితాలు

**వైరా-నవభూమి:** ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు మెరుగ్గా ఉన్నాయని ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ పేర్కొన్నారు. అందుకని ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. వైరా మండలం నారపనేనిపల్లి ఎంపీయూపీఎస్‌లో గురువారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించామని, ప్రస్తుత సంవత్సరం బడిబాట కార్యక్రమంలో కనీసం మరో 20 మంది విద్యార్థులు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో రిజిస్టర్ ప్రకారం పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలు 56 వరకు ఉంటారని, వీరిలో ఈ సంవత్సరం కనీసం 20 మందిని ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన మన పూర్వీకులందరూ గొప్పస్థాయికి ఎదిగారని గుర్తుచేశారు. పిల్లలను పాఠశాలలకు తరలించడం కోసం 7 సీటర్ ఆటోలను ఉదయం, సాయంత్రం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సు ఏర్పాటు చేస్తున్నామని, ఆరు నెలల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని అన్నారు. కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. పాఠశాలల్లో 'ఉయ్ కెన్ లెర్న్' అనే ఇంగ్లిష్ ల్యాబ్‌లను వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. నిరుటి టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉందని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో తక్కువ సంఖ్యలో విద్యార్థులున్న 60 ప్రభుత్వ పాఠశాలలపై ఫోకస్ చేస్తూ ప్రజల్లో నమ్మకం పెంచి ఎక్కువ మంది విద్యార్థులను మళ్లీ వచ్చేలా కృషిచేస్తున్నామని అన్నారు.